ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 05-02- 2024 | సంపుటి: 14 , సంచిక: 304, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## కృష్ణా జలాలపై ప్రభుత్వ వైఖరి

# రైతాంగానికి గొడ్డలిపెట్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. ఆదివారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన నివాసంలో పార్టీ సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులకు గొడ్డలిపెట్టులా మారిందని బీఆర్ఎస్ విమర్శించింది. సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నది మీద ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం వంటి రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రైతు వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితర ముఖ్య నేతలు, కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, అందుబాటులో ఉన్న నేతలు పాల్గొన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నేతలు సోమవారం మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉందని, అలాగే మంగళవారం కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. అదే రోజు కృష్ణా నదీ పరివాహక జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారని ఆ వర్గాలు వెల్లడించాయి. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో భవిష్యత్తులో సాగు, తాగునీటికి సంకట పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగింతపై పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు. నల్లగొండ వేదికగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో త్వరలో నిరసన సభ చేపట్టాలని నిర్ణయించారు. ఈ సభ ద్వారా సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టాలని, తమ వైఖరిని ప్రజల ముందుంచాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

# కులగణనకు అంగీకారం

- ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి, రాష్ట్ర చిహ్నంలో మార్పులు
- 500కే సిలిండర్, ఉచిత విద్యుత్‌కు ఓకే.. వాహన రిజిస్ట్రేషన్‌లో టీఎస్ బదులు టీజీ
- ఏఈవోల భర్తీ.. హైకోర్టుకు 100 ఎకరాల కేటాయింపు
- 8 నుంచి బడ్జెట్ సమావేశాలు.. గ్రూప్-1కి మరో 160 పోస్టులు కలపడంపై చర్చ
- గ్రూప్-2, 3 పోస్టుల భర్తీ.. మెగా డీఎస్సీ నిర్వహణపైనా మంత్రివర్గంలో ప్రస్తావన

ప్రత్యేక రాష్ట్రం సాకారమై పదేళ్లు!

- ఇప్పటి వరకూ రాష్ట్ర గీతం లేని తెలంగాణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గీతాన్ని ఖరారు చేసింది!

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రముఖ కవి అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ'ను రాష్ట్ర అధికారిక గీతంగా ఎంపిక చేస్తూ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. అలాగే.. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పు చేయాలని నిర్ణయించింది. ఆదివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశమైంది. రాత్రి 9 గంటల వరకూ సుమారు ఐదుగంటలపాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో.. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల అమలుకు ఆమోదం తెలపడంతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫిబ్రవరి 8 నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు, గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపింది. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లలో తెలంగాణ రాష్ట్రాన్ని సూచించే 'టీఎస్' అక్షరాలను 'టీజీ'గా మార్చేందుకు క్యాబినెట్ ఓకే చెప్పింది. రాష్ట్రంలో కులగణన జరిపేందుకు, కొడంగల్ ఏరియా డెవల్‌పమెంట్ అథారిటీ ఏర్పాటుకు, 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ



సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి పచ్చజెండా ఊపింది. రాష్ట్ర హైకోర్టుకు 100 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

గ్రూప్–1 పోస్టుల భర్తీకి గతంలో నోటిఫికేషన్ వచ్చిన సంగతి తెలిసిందే. దానికి మరో 160 పోస్టులను జోడించి రీ నోటిఫికేషన్ ఇచ్చే అంశంపై, గ్రూప్ 2, 3 పోస్టుల భర్తీపై కూడా క్యాబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి.. వెంటనే ఖాళీల వివరాలను తెప్పించాలని, మెగాడీఎస్సీ నిర్వహణపై కసరత్తు చేయాలని మంత్రిమండలి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలకు గౌరవం దక్కుతుందని భావించారని, కానీ గత పదేళ్లుగా తెలంగాణలో రాజరిక నడవడికే కనిపించిందని మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. క్యాబినెట్ భేటీ ముగిసిన తర్వాత వారు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్రచిహ్నం ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను ప్రతిబింబించేలా లేవన్నారు. తెలంగాణ తల్లి అంటే ఒక వ్యక్తి గుర్తుకు వచ్చేలా రూపొందించారని.. రాష్ట్ర చిహ్నం కూడా రాచరిక పోకడలను ప్రతిబింబించేలా ఉందని.. అందుకే వాటిలో కొన్ని మార్పులు చేపట్టాలని నిర్ణయించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, యోధుల ఆలోచనలకు అనుగుణంగా, వారి సూచనల మేరకు, వారితో చర్చించిన తర్వాతనే తెలంగాణ తల్లి, రాష్ట్ర చిహ్నంలో మార్పులుంటాయని మంత్రులు వెల్లడించారు. అహంకారంతో, అహంభావంతో కూడిన సింబల్స్ మారుతాయన్నారు. కవి అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీల్లో భాగంగా రెండింటిని అమలు చేశామని.. వాటిలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా శనివారం వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 14.25 కోట్ల మంది బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని మంత్రులు వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మరో రెండు గ్యారెంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారని తెలిపారు.




## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించి

# ఆదరణ పొందాలి

- శ్రీ లక్ష్మీ నర్సింహా యూత్, ప్రజా కలం,
క్రైమ్ మిర్రర్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం

-రావిరాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తుక్కుగూడ మున్సిపాలిటి చెర్మైన్ కంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్, విశ్వాస్ హాస్పటల్ వైద్యంలో బృందం




మహేశ్వరం ఫిబ్రవరి 04 (ప్రజా కలం)

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి విశ్వాస్ హాస్పిటల్ ప్రజల ఆదరణ పొందాలని తుక్కుగూడ మున్సిపాలిటి చెర్మెన్ కంటేకార్ మధుమోహన్,కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ పరిధి రావిరాల గ్రామంలో శ్రీ ఓంకారేశ్వర ఆలయం వద్ద విశ్వాస్ హాస్పటల్ వారి సహకారంతో శ్రీ లక్ష్మీ నర్సింహా యూత్ ప్రజా కలం, క్రైమ్ మిర్రర్ దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విశ్వాస్ హాస్పిటల్ వారు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి ప్రజల ఆదరణ పొందుతూ పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీనరసింహ యూత్ ప్రజా కలం, క్రైమ్ మిర్రర్ దినపత్రికలు సేవా కార్యక్రమాలను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. హెల్త్ క్యాంప్ లో పేద ప్రజలు 350 మంది పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకొని మందులు తీసుకోవడం జరిగిందని ఇలాంటి సేవా కార్యక్రమాలు విశ్వాస్ హాస్పిటల్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్ శివకుమార్, ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్, విశ్వాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ భాను చందర్,డాక్టర్ ,సతీష్, భాను చందర్ ,జనార్దన్ ,సాయి మరియు విశ్వాస్ హాస్పిటల్ వైద్య బృందం శ్రీ లక్ష్మి నరసింహ యూత్, ప్రజా కలం రిపోర్టర్ తడక నర్సింహా,క్రైం మిర్రర్ రిపోర్టర్ పాలకుర్ల వెంకటేష్, తుళ్ల ప్రవీణ్, బీటీవి యాదయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కళ్ళుకి బానిస అవుతున్న యువత

## లైసెన్స్ లు 3.. నడుస్తున్నవి 15

## మామూలు మత్తులో ఎక్సైజ్ అధికారులు

## పట్టించుకోని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్

మెదక్, ఫిబ్రవరి 04 (ప్రజాకలం ప్రతినిధి)



కళ్ళుకి బానిస అవుతున్న యువత ఈ ఘటన మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అక్రమ కల్లు దుకాణాలు జోరుగా నడుస్తున్న నేటి వరకు కూడా ఎక్సెస్ అధికారులు తనిఖీలు చేయలేకపోయారు. 15 కల్లు దుకాణాలు నడుస్తుండటం బట్టి అక్రమ కల్లు వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అడ్డు కోవాల్సిన ఎక్సయిజ్ అధికారులు పెద్ద ఎత్తున మమూళ్ళ మత్తుతో మునిగి తిరుగుతున్నారు అన్నట్టు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.సుమారు 5 సంవత్సరాల నుంచి యువత కల్లుకు బానిస కావడం చాలా బాధాకరం.అక్రమ కల్లు వ్యాపారం చేసే వారు నిషేధిత మత్తు పదార్థాలు అయిన క్లోరోఫామ్, ఆల్ఫాజోదం, డైజోఫామ్ కలిపి కల్తీ కల్లు తయారు చేసి యువతను కళ్ళుకి బానిస చేస్తుండ్రు.కల్తీ కల్లు తాగడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్న ఎక్సైజ్ అధికారులకు మాత్రం మామూలు వస్తే చాలు అన్నట్టు వ్యవహరిస్తున్నారు.కొందరు కల్తీ కల్లు తాగి మత్తులో ఎక్కడికి వెళ్తున్నవో తెలియక రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు.ఇలా సుమారు 5 సంవత్సరాల నుంచి పెద్ద శంకరంపేట్ లో జరుగుతుంది.ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయకపోవడం,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్లు దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు వార్త పత్రికల్లో కథనాలు రావడం జరిగితే ఎక్సైజ్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ఎక్సైజ్ కమిషనర్ నే బురిడీ కొట్టిస్తున్న అధికారులు.ఇప్పటికైనా అక్రమ కళ్ళు వ్యాపారం చేసే వారిపై,మామూలు తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులపై జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పశ్చిమ వైసిపి లో కలకలం

## 500 మందికి పైగా టీడీపి లో జాయిన్



విశాఖ గోపాలపట్నం, ఫిబ్రవరి 04, (ప్రజా కలం).. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు కార్యాలయంలో వైసిపి నుండి భారీగా చేరికలు జరిగాయి. 40 వ వార్డుకు చెందిన పశ్చిమ నియోజకవర్గ వైసిపి యూత్ ప్రెసిడెంట్ గేదెల రమణ తన అనుచరులతో కలిసి టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. 250 కుటుంబాలకు చెందిన సుమారు 500 వందల మంది కి పైగా ఎ.కె.ఎస్ కాలనీ వాసులకు ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలకు నిరసిస్తూ కాలనీ వాసులు పెద్ద ఎత్తున టీడీపి లో చేరడం శుభపరిణామమని అన్నారు. చిత్తశుద్ధితో పనిచేసే గేదెల రమణకు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని అన్నారు. టీడీపి లో చేరిన వైసిపి యూత్ ప్రెసిడెంట్ రమణ మాట్లాడుతూ ఇండస్ట్రీ బెల్ట్ లో యువతకు ఉపాధి కల్పించలేదని, రాజీవ్ కాలనీలో ఉన్న సుమారు 450 షేడ్లలో నివసిస్తున్న వారికి గృహాలు నిర్మిస్తామని స్థానిక కార్పొరేటర్ ఒక్కొక్కరి నుండి 12,500 చొప్పున వసూలు చేశారని ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని దీంతో కాలనీ వాసులు అసంతృప్తి చెందటంతో వైసీపీకి రాజీనామా చేసి టీడీపి లో జాయిన్ అవ్వడం జరిగిందని అన్నారు. కార్య క్రమంలో పొలిమేర సీతారాం, 63 వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న, పిల్ల అచ్చారావు, 91వ వార్డు అధ్యక్షులు నారిపల్లి సత్తిరాజు, రామ్మోహన్ నాయుడు, మిత్ రెడ్డి శంకర్, పోత బత్తుల శ్రీను, కంఠంరెడ్డి అప్పలనాయుడు, పల్లేటి శ్రీవిద్య, భాష, ఆర్. శ్రీను, బి.శ్రీను, కే. రాజు, కే. మోహన్, ఎం. రాజు, గణేష్ అధికసంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు చేయూతనందించింది బిజెపి ప్రభుత్వమే

## - బిజెపి రాష్ట్ర నాయకులు పివి శ్యామ్ సుందర్ రావు

## - రజక వాడలో రజకులకు వాటర్ క్యాన్లను పంపిణీ చేస్తున్న శ్యాంసుందర్రావు



**భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి04, (ప్రజా కలం)**

కుల వృత్తులకు చేయుత అందించేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర నాయకులు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెడ్ పివి శ్యాంసుందర్రావు అన్నారు పురపాలక కేంద్రంలో ఆదివారం రజకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై సమ్మేళన పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు కులవృత్తిదారులకు చేయూతని అందించింది బిజెపి ప్రభుత్వం ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలతో చిన్న, మధ్యతరహా వ్యాపారులకు ఇప్పటికే ముద్ర రుణాల ఏర్పాటు చేసి ఎంతోమంది వ్యాపారులకు ఆర్థిక పరిపుష్టిని కల్పించారని ఆయన అన్నారు. మరోసారి విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తులకు పూర్తిస్థాయి ఆర్థిక పురోగతితో పాటు నైపుణ్యాలను అందించే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రజక వృత్తిదారులకు ఉచిత కరెంటు లాండ్రీ, డ్రై క్లీనింగ్ షావులు ఏర్పాటు చేసుకోవడానికి తగిన రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పిఆర్ ఫౌండేషన్ ద్వారా రజక మహిళలకు వాటర్ కేంద్ర పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, యెన్నం శివకుమార్, చిక్క కృష్ణ, చింతల రామకృష్ణ, కొంతం శంకర్, నోముల గణేష్, పిట్టల అశోక్, కొండెం ఉపేందర్, దోర్నాల సత్యం, మేకల చొక్కరెడ్డి, బందిరాల సుశీల, రచ్చ సత్యనారాయణ, తండ రమేష్, రచ్చ కరుణాకర్, వల్లందాస్ మహేందర్, శ్రావణ్, ముటపూరం రవి, కుల సంఘం నాయకులు దుబాయ్ నరసింహ, ఇబ్రహీం పట్నం అంజయ్య, చేరాల చిన్న నరసింహ, చెరాల లింగయ్య, రజక యువజన నాయకులు సైదుగాని స్వామి, ఇబ్రహీం పట్నం శేకర్, గొలనుకొండ ప్రభాకర్, చేరాల రాజు, రామచర్ల ప్రభాకర్, బీమరాజు, నెలకంటి చిన్న మల్లేష్, గోరుకంటి మునిరాజ్, నేలకంటి పెద్ద మల్లేష్, బండిరాల కుమార్, చేరాల ప్రేమ కుమార్, గొరుకంటి రాజు, ఇబ్రహీం పట్నం వెంకటేష్, గొరుకాంటి సంపత్, మరియు రజక మహిళలు, యువకులు కుల పెద్దలు పాల్గొన్నారు.

# సర్పంచ్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

## సర్పంచ్ సామ రవీందర్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామ నాయకులు.



భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి04, (ప్రజా కలం)

సేవ ద్వారానే నిజమైన గుర్తింపు లభిస్తుందని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం ధర్మారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించి పాలక కమిటీ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లకు గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అనే పదవి ఎంతో పెద్ద బాధ్యతని ఆయన తెలిపారు. ఒక గ్రామ అభివృద్ధి కావాలని కేవలం సర్పంచ్ తోనే సాధ్యమవుతుందని దానికి అనుగుణంగా ఐదేళ్ల పాలనలో పాలక కమిటీ తోపాటు ప్రజలంతా సహకరించిన నేపథ్యంలో గ్రామాన్ని తన శక్తి మేరకు అభివృద్ధి పరచాలని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పాలక మండలి తోపాటు సర్పంచ్ కు పలువురు నాయకులు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఉపసర్పంచ్ సురవి కాటన్ రాజు గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, వార్డు మెంబర్లు సురివి బిక్షపతి గౌడ్, కళ్లెం రేణుక జంగారెడ్డి, బల్గూరి సత్తిరెడ్డి, కాటేపల్లి పుష్పలత, బిజిలి లక్ష్మమ్మ,, ఎడ్ల కృష్ణ, ఎడ్ల లక్ష్మమ్మ, కో ఆప్షన్ నెంబర్లు వరకాంతం నర్సిరెడ్డి, ఎడ్ల చంద్రయ్య, నాయకులు సామజంగారెడ్డి, సర్వే శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, మేకల బాల్రెడ్డి, అంతటి గోపాల్ గౌడ్, కాటపల్లి బచ్చయ్య, కాసుల సత్తయ్య, తూర్పునూరు శంకర్ గౌడ్, వరకాంతం రాజశేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

## -కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిలన్న



ఊర్కొండ, కల్వకుర్తి ఫిబ్రవరి 04, (ప్రజా కలం) కల్వకుర్తి నియోజకవర్గం ఊర్కొండ మండలంలో ఊర్కొండ పేట గ్రామానికి తిరుమని రవి గౌడ్(38) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించాడు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్ ద్వారా విషయం తెలుసుకున్న పేదల పెన్నిధి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, జన నేత, టైగర్ ద్యాప నిఖిలన్న డిఎన్ఆర్ యువసేన పేరిట 5000/- తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ నగదును కాంగ్రెస్ నాయకులు, డిఎన్ఆర్ యువసేన సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, కప్పేర చంద్రయ్య, మనోహర్ రెడ్డి, వహీద్, శ్రీశైలం, అశోక్, రమేష్, సాజిద్, జంగిరెడ్డి, అంజయ్య గౌడ్, చాంద్ పాష, మున్న, యాదయ్య, రవి, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఊర్కొండ మండలంలో డిఎన్ఆర్ యువసేన పేరిట ఎన్నో ఆర్థిక సహాయాలు చేస్తూ, గొప్ప గొప్ప సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న జన నేత ద్యాప నిఖిలన్నకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే అనిరుధన్న, నిఖిలన్న గార్ల సమిష్టి నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు.

# ఈనెల 12 నుండి మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

## -మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ధర్మకర్తల మండలి.



భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి04, (ప్రజా కలం)

పురపాలక కేంద్రంలో ఆదివారం మార్కండేయ స్వామి దేవాలయం మార్కండేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి 47. వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చైర్మన్ బుడుగు చండికేశ్వర్ కరపత్రం ఆవిష్కరించారు. ఈనెల 12 నుండి 19 వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. 12న మార్కండేయ మహర్షి జయంతి, 13 న విఘ్నేశ్వర స్వామి పూజ, ధ్వజారోహణం, 14నశివ పంచాయతన యజ్ఞం ప్రారంభం, 15న లక్ష బిల్వార్చన, 16న ఉదయం లక్ష గాయత్రి యజ్ఞం, వేల బద్రావతి భావన ఋషి కళ్యాణం, 17న సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం, 18న సహస్ర ఘటాభిషేకం, సంస్కృత కార్యక్రమాల ప్రారంభం. 19న స్వామి వారి రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగింపుగా ఉంటాయని ఆయన తెలిపారు.

ఉత్సవాల విజయవంతం చేయడానికి కుల బాంధవులు భక్తులు యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, డైరెక్టర్లు పాలాది యాదగిరి, మంగళపల్లి రమేష్, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, కర్నాటి భార్గవి, సీత కృష్ణ, పట్నం పారిజాత, భోగ యాదగిరి, ఎలగందుల రాజ్యలక్ష్మి, గుండు బాల నరసింహ, కృష్ణ, బొమ్మ పాండు, తదితరులు ఉన్నారు.

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే వారికి అండగా నిలవాలి

## హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు

**మహేశ్వరం, ఫిబ్రవరి 04, (ప్రజా కలం)**

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే వారికి అండగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. కందుకూరు మండలానికి నూతనంగా వచ్చిన సీఐ ఎండి మక్బుల్ జానీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీ లో జరుగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ నీ జయప్రదం చేయండి

నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 04

ఆదివారం రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల ముందు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 24, 25 తేదీలలో రాష్ట్ర యూనివర్సిటీ ల కన్వెన్షన్ ఇంజనీరింగ్ బిల్డింగ్ సెమినార్ హాల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కన్వెన్షన్ లో రాష్ట్ర యూనివర్సిటీల అభివృద్ధి పై ప్రధాన చర్చ ఉండబోతుంది అని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబద్రి , ఇతర యునివర్సిటీలా వైస్ ఛాన్సలర్స్ మరియు ఇతర మేధావులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని పలు అంశాలు చర్చిస్తున్నామని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యారంగానికి అధిక బడ్జెట్లను కేటాయించాలని సకాలంలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనను అందించేటట్టుగా ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని అదేవిధంగా యూనివర్సిటీలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్స్ అందించాలి అనే అంశాల పైన మరియు తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయలకు న్యాక్ అక్రిడియేషన్ కోసం పోరాటాలు మరియు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం కోసం ఈ యూనివర్సిటీ రాష్ట్ర కన్వెన్షన్ జరపడం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ యూనివర్సిటీ కన్వెన్షన్ జయప్రదం చేయాలని ప్రతి ఒక్క విద్యార్థిని మేధావులను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంధ్య రెడ్డి, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు దినేశ్, పవన్, చరణ్ , శివ, చిత్రు, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.






## 100 రోజుల్లో వాగ్దానాలను నెరవేర్చకుంటే 101 వ రోజు నుంచి

# బొంద తొవ్వడం మొదలు పెడతాం

## కేటీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మల్కాజిగిరి, ఫిబ్రవరి04, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం మల్కాజిగిరిలోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన మల్కాజిగిరి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లు నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. మల్కాజిగిరి ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు.

నూతన ప్రభుత్వం ఏర్పడిన యాభై రోజుల్లోనే ఈ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగివేజారి మాకొద్దు ఈ ప్రభుత్వము అనే స్థాయికి తీసుకొచ్చారన్నారు.

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని 28 కోట్ల వ్యాయామంతో రైల్వే గేటు వద్ద నిర్మాణంతోపాటు జీగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో నివాసముంటున్న నివాసితులకు కోర్టు ద్వారా స్టే ఆర్డర్, ఇందులో ప్రాంతంలో ఉన్న నివాసాలకు బూస్టర్ ద్వారా మంచి ప్రెషర్ తో నీ లందించడం మహీంద్రా హిల్స్ లో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం వంటి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పే గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే 101 వ రోజు నుంచి బొంద తొవ్వడం మొదలు పెడదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి కేసీఆర్ ని బదనాం చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేసే పని ఏమీ లేదన్నారు.

మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరిలో సమస్యలపై ప్రశ్నిస్తానని చెప్పి ఈ ఒక్కరోజు మల్కాజిగిరి సమస్యలను పార్లమెంట్లో ప్రశ్నించలేదన్నారు.

ఇక్కడ మల్కాజిగిరిలో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి ఓడిపోవడంతో నిరాశకులోనే ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారని మల్కాజ్గిరి ప్రజలకు ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వేధింపులకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా అందరం వచ్చి మల్కాజిగిరిలో దిగుతామన్నారు. మల్కాజిగిరి ప్రజలు ధైర్యంగా ఉండాలని తెలిపారు. రానున్న రోజులలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరిలో టిఆర్ఎస్ జండాలు ఎగరవేయాలని తెలిపారు.

# సబ్బుబిళ్ల మీద అంతర్జాతీయ క్యాన్సర్ చిత్రం

## క్యాన్సర్ పై అవగాహన పెంచుకుందాం: రామకోటి రామరాజు

గజ్వేల్:04 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్బుబిళ్ల మీద క్యాన్సర్ చిత్రాన్ని చిత్రించి తమ సందేశాన్ని అందించారు. గజ్వేల్ పట్టణంలో శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు రోజుకు మనిషి జీవన శైలిలో అనేక మార్పులు వస్తున్నాయి. ఆ మార్పులకు తగ్గట్టు కొత్తకొత్త రోగాలు కూడా వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఈ రోగం కన్నా దానిపై అవగాహన లేక ఏర్పడే భయం రోగిని కుంగదీస్తుంది. ఫలితంగా ప్రాణాల మీదకు వస్తుందని. చక్కటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మెరుగైన జీవన శైలిని అలవర్చుకోవాలన్నారు.





# ప్రతిభ పరీక్ష లలో సత్త చాటిన విద్యార్థులు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ ప్రతిభా పరీక్షలో ఇబ్రహిపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామనికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు కోదండపాణి తెలిపారు. జిల్లా ప్రథమ స్థానంలో రాశ్విత, ద్వితీయ స్థానంలో రీచా, తృతీయ స్థానంలో తేజశ్రీలు ని వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞప్తికలు అందజేశారు. విద్యార్థుల ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

---

### ఫీజు రీయింబర్స్‌మెంట్

# వెంటనే విడుదల చేయాలి

### -బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఉప్పు శివకుమార్

పెద్దపల్లి,ఫిబ్రవరి04: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఉప్పు శివకుమార్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న ఊసే లేదని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక విద్యార్థి లోకాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ పూర్తి కావస్తుందని, విద్యార్థుల యొక్క సర్టిఫికెట్స్ యాజమాన్యాల దగ్గర పెట్టుకొని విద్యార్థులని, మానసికంగా



ఇబ్బందుల గురి చేస్తున్నారని, వెంటనే స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి అత్యధికంగా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలకే వచ్చే విధంగా చట్టం తేవాలని తద్వారా ప్రభుత్వ విద్యా రంగంలో మార్పు వస్తుందని శివ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెండు బైకులు డి ఒకరు మృతి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక పేట గ్రామానికి చెందిన మృతుడు ఏలాల రవికాంత్ రెడ్డి వయసు 45 సంవత్సరాలు అమ్మక్కపేట గ్రామ నివాసి ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు డబ్బా గ్రామంలో తనకు తెలిసిన వ్యక్తుల యొక్క అంత్యక్రియలకు హాజరవుతూ డబ్బా గ్రామం నుండి అమ్మక్కపేటకి తిరిగి వస్తుండగా ఎదురుగా డబ్బా గ్రామానికి చెందినటువంటి గరిగే ప్రసాద్ వయసు 50 సంవత్సరాలు డబ్బా గ్రామం వ్యక్తి అదే అంత్యక్రియలకు హాజరై చెరువు వద్ద నుంచి డబ్బా గ్రామాని తిరిగి వస్తుండగా ఒకరినొకరు ఎదురుగా మోటార్ సైకిల్ తో




గుద్దుకోవడంతో ఏలాల రవికాంత్ రెడ్డి ని మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం ఆర్మూర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడి భార్య రాజకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఉమాసాగర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం అయినది మృతునికి 16 సంవత్సరాలు మరియు 8 సంవత్సరాలు గల ఇద్దరు కొడుకులు సంతానంగా కలరు

# మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షుడిగా దేశెట్టి రాజారెడ్డి..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మున్నురు కాపు సంఘ మండల అధ్యక్షుడు గా మేములకుర్తి గ్రామానికి చెందిన దేశెట్టి రాజారెడ్డి ఎకగ్రివం గా ఎన్నుకోవటం జరిగింది అదివారం మున్నురుకాపు సంఘ రైతు రాష్ట్ర అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ నియమిక పత్రాన్ని అందచేశారు. అనతరం రాజరెడ్డి మాట్లాడుతు మండలంలోని మున్నూరు కాపుల అభివృద్ధి, సంక్షేమనికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్,నాయకులు కాస సంజీవ్, పల్లె నాగేష్,కాస ప్రశాంత్,సల్ల సునీల్, తోట సంతోష్, మున్నూరు కాపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

### - విధానాలు మార్చుకోకపోతే అధికార మార్పిడి తప్పదు



పెద్దపల్లి,ఫిబ్రవరి04: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి తన పరిపాలనా విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేడేనని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక, ఉద్యోగ సంఘాల జిల్లా సదస్సు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్,ఐఎఫ్టియు, టిఎన్టియుసి ,ఏఐఎఫ్టియు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి సునీల్,ఎరవెల్లి ముత్యంరావు,రమేష్, కే.విశ్వనాథం, బి.అశోక్,తోకల రమేష్,కంది చంద్రయ్య, రాములు మాట్లాడారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభు త్వం ప్రజా వ్యతిరేక విధానాలు మార్చు కోకపోతే,నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,పేద, సామాన్య, ప్రజానీకం సిద్ధం కావాలని కోరారు. కార్మికులను యజమానులకు బానిసలు గా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయా లని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయ రాదని,వ్యవసాయ రంగాన్ని కార్పోరేటర్లకు అప్పుజెప్పే విధానం మానుకోవాలని హితవు పలికారు.

ఈ సదస్సులో వివిధ సంఘాల నాయుకులు వేల్పుల కుమారస్వామి, జి.సత్య నారాయణ రెడ్డి,సతీష్, ఎన్.రవీందర్, భీమయ్య,ఎరవెల్లి ముత్యంరావు,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షుడిగా దేశెట్టి రాజారెడ్డి..

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 4 (ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మున్నురు కాపు సంఘ



మండల అధ్యక్షుడు గా మేములకుర్తి గ్రామానికి చెందిన దేశెట్టి రాజారెడ్డి ఎకగ్రివం గా ఎన్నుకోవటం జరిగింది అదివారం మున్నురుకాపు సంఘ రైతు రాష్ట్ర అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ నియమిక పత్రాన్ని అందచేశారు. అనతరం రాజరెడ్డి మాట్లాడుతు మండలంలోని మున్నూరు కాపుల అభివృద్ధి, సంక్షేమనికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్,నాయకులు కాస సంజీవ్, పల్లె నాగేష్,కాస ప్రశాంత్,సల్ల సునీల్, తోట సంతోష్, మున్నూరు కాపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

### రామ మందిరం నిర్మాణానికి రథయాత్ర చేసిన

# అద్వానికి భారతరత్న రావడం సంతోషకరం

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి జిల్లా ప్రతినిధి/వనపర్తి / ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్:**

బిజెపి వ్యవస్థాపకులు,మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానికి భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో అద్వానీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ 14 ఏళ్లకే ఆర్ఎస్ఎస్ లో చేరి విభాగ్ కార్యదర్శి రాజస్థాన్ ఢిల్లీ రాష్ట్రాలలో సంఘ ప్రచారక్ గా,జన సంఘ్ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా 1980లో జనతా పార్టీ ఓటమి అనంతరం ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి భారతీయ జనతా పార్టీని ప్రారంభించిన వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు.

1983 పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే పరిమితమైన బిజెపి పార్టీని హిందుత్వ ఎజెండాతో అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న స్థలంలో రామ మందిరాన్ని నిర్మించాలని డిమాండ్తో 1990 సెప్టెంబర్ 25న సోమనాథ్ ఆలయం నుంచి అయోధ్య మందిరం వరకు చేపట్టిన రథయాత్ర దేశ రాజకీయాలను మలుపు తిప్పిందని, బీహార్లో లాలూ ప్రసాద్ యాదవ్ అద్వానిని అరెస్టు చేయించడంతో అయోధ్య చేరకుండానే యాత్ర నిలిచిపోయిందని,1983లో ఇద్దరు ఎంపీలు ఉన్న బిజెపి 1991 ఎన్నికల్లో 120 స్థానాలకు పెరిగిందని, అద్వానీ జనాదేశ్ రథయాత్ర, స్వర్ణ జయంతి రథయాత్ర, భారత్ ఉదయ్ యాత్ర, భారత్ సురక్ష యాత్ర వంటి అనేక రథయాత్రలు చేసిన కమల దళ రథ సారదని, 1999 ఎన్నికల అనంతరం వాజ్పేయిని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించి తను మాత్రం కేవలం ఉప ప్రధాని పదవితో సరిపెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీ కుట్టపూరితంగా హవాలా కుంభకోణంలో అద్వారి పేరును చేర్చడంతో విచారణ పూర్తయి నివేదిక వచ్చేవరకు ఎంపీ పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్న నిష్కలంక రాజకీయ నాయకుడని సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్ గా రాజ్యసభ, లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించిన రాజకీయ భీష్మాచార్యుడు ఎల్.కే. అద్వానీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గొర్ల బాబురావు,మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, కదిరే మధు, పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, ,పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాములు,
దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ,పట్టణ నాయకులు జంగం సురేందర్,విక్రమ్, బొడ్డుపల్లి కొండన్న, బొలెమోని రాములు, సూర్యవంశం శీను, రాఘవేందర్,జనంపల్లి మహేందర్, భూపతి గౌడ్,ఎద్దుల రాజు,చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు..




# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

### - పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు

### -ఫోటోగ్రాఫర్లకు పరివార్ కార్డుల పంపిణీ

పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని ఫోటోగ్రాఫర్ ల సంక్షేమానికి కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం స్థానిక నందన గార్డెన్ లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సౌకర్యార్థం ఫోటో భవ నిర్మాణానికి కృషి చేస్తానని,15 రోజుల్లోనే 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం,అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లకు కుటుంబ భరోసా పథకం ద్వారా అండగా ఉంటున్నామని అన్నారు. కుటుంబ భరోసా ద్వారా మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నామని అన్నారు. ఫోటోటెక్ చీఫ్ అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు వృత్తిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి మీద డిస్కౌంట్ లభిస్తుందని,జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు కెనాన్ మెంటర్ భూపాల్ కెమెరాల పై,నూతన టెక్నాలజీ లో మెళుకువలు నేర్పించారు.

అనంతరం మోడల్ షూట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్,ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్,కోశాధికారి వనపర్తి శ్రీనివాస్,ఫోటోటెక్ టీం ఓం ప్రకాష్,జూలూరి మధు,జిలా కార్యవర్గ సభ్యులు,14మండలాల అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి లతో అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.




# సర్పంచ్ మల్లికార్జునరావుకు ఘన సన్మానం

వైరా ఫిబ్రవరి 4 (ప్రజాకలం న్యూస్)

వైరా మండలం పుణ్యపురం గ్రామ సర్పంచ్ గద్దె మల్లికార్జున రావు పదవి కాలం జనవరి 31తో ముగియడంతో ఆత్మీయ వీడుకోలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ అభివృద్ధి చేసిన కృషికి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కష్టపడి గ్రామ అభివృద్ధికి పాల్పడిన పంచాయతీ పాలకవర్గం, వర్కర్లకు అభినందనలు తెలుపుతూ అన్నివేళలా ముఖ్యపాత్ర వహిస్తూన పంచాయతీ కార్యదర్శి చిట్టు మోతు వెంకటేశ్వర్లు రమలను, అన్ని విషయాలను సపోర్ట్ చేస్తూ మాజీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది సన్మాన కార్యక్రమాన్ని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ సభాధ్యక్షులు వాకదాని శ్రీనివాసరావు, నాగన్న బోయిన కృష్ణ, యంగాల కృష్ణయ్య, ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారం రోజున ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమానికి వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు శీలం నర్సిరెడ్డి , మచ్చ వెంకటేశ్వరరావు ( బుజ్జి ) , దొడ్డ పుల్లయ్య , మాజీ మార్కెట్ చైర్మన్ రత్నం , మటూరి వెంకటేశ్వరరావు , మచ్చ వెంకటేశ్వరరావు , బోల్ల వెంకటి, అర్జునరావు, వెంకటేశ్వర్లు, నరేష్, నాగబాబు, నాగరాజు, వాకధాని శ్రీకాంత్, నాగన్న భోయిన పుల్లయ్య, వెంకయ్య, గద్దె నరసింహారావు, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి విలేకరులు

తల్లాడ ఫిబ్రవరి 4 (ప్రజాకలం న్యూస్) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయంలో అనంతు నరసింహారావు, వెంకట్రావమ్మ దంపతుల మనవరాలు, శ్రావణ్ కుమార్, ఇందుమల్లేశ్వరి దంపతుల కుమార్తె ప్రకృతిశ్రీ అన్నప్రాసన్న వేడుక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, సీనియర్ పాత్రికేయులు గుడిపల్లి నారాయణ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టెంట్ సురేష్, విలేకరులు మెహారాజ్, ఫిరోజ్, స్థానికులు పాల్గొన్నారు.



# నాలుగో తరగతి ఉద్యోగుల సమితి అధ్యక్షులుగా ఎన్నికైన వీరయ్యను సన్మానించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

తల్లాడ ఫిబ్రవరి 4 (ప్రజాకలం న్యూస్) :

తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు సమితి యూనిట్ అధ్యక్షులుగా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో



విధులు నిర్వహిస్తున్న సీ హెచ్. వీరయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆదివారం రాత్రి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలానికి అధ్యక్ష పదవి రావటం సంతోషకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దూపాటి భద్ర రాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ఆపే సంస్కృతి నీదే

## మీ తప్పుడు వ్యాఖ్యలకు ఎక్కడకైనా చర్చకు సిద్ధం..

## మాజీ ఎమ్మెల్యే సండ్రపై మండల కాంగ్రెస్ నాయకులు సవాల్..



తల్లాడ ఫిబ్రవరి 4 (ప్రజా కలం న్యూస్) : అక్కడ మాటలు ఇక్కడా.. ఇక్కడ మాటలు అక్కడ చెప్పి అభివృద్ధి పనులను ఆపే సంస్కృతి నీది అని, మా ఎమ్మెల్యే కడిగిన ముత్యం లాంటి వారని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్రపై విరుచుకుపడ్డారు. ఆదివారం తల్లాడలో కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మూకర ప్రసాదు, అన్యం కోటిరెడ్డి, బానోతు బాలాజీ నాయక్ మాట్లాడారు. తాను మంజూరు చేసిన పనులను ప్రస్తుత ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆపారని మాట్లాడటం సండ్ర దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గతంలో నువ్వే అనేక అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు నియోజకవర్గానికి మంజూరు చేస్తే వాటిని ఒక్కటి కూడా ఉపయోగించుకోకుండా ఆపారని గుర్తు చేశారు.

నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ సర్పంచ్ లను ఎంతగా ఇబ్బందులకు గురిచేశావో వేరే చెప్పనక్కలేదన్నారు. అధికార పార్టీ సర్పంచులకే పెద్దపేట వేసావని, మిగతా ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇటువంటి గుంటనక్కల సంస్కృతి మీది అని, మా ఎమ్మెల్యే రాగమయి కడిగిన ముత్యం లాంటి వారన్నారు. మీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉండి ఎక్కడకైనా చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. వాటిని నిరూపించకపోతే ముక్కుని నేలకు రాయాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయి మతిభ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, మరోసారి ప్రస్తుత ఎమ్మెల్యే పై అవాకులు చావాకులు పేలితే ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమం ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, పోలా నాగేశ్వరరావు, కటికి కిరణ్ కుమార్, మారెళ్ళ మల్లికార్జునరావు, అనుమోలు కృష్ణ, ఎర్రి కృష్ణారావు, బండి బాలసౌరి నరుకుల్ల శ్రీనివాసరావు, వెంకట్రామిరెడ్డి, రావుల గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.లి

# భారతరత్న అవార్డు గ్రహీత

# ఎల్ కె అద్వాని కి పాలాభిషేకం




వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్:

ఆదివారం వనపర్తి లో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో బిజెపి భారతదేశంలో భీష్ముని లాగా ఉండి వ్యక్తి ఎల్ కె అద్వాని కి భారతరత్న అవార్డును గ్రహీత కి పాలాభిషేకం చేయడం జరిగింది. భారతదేశంలో రెండు పార్లమెంటు సభ్యులు ఉన్నప్పుడు ఎల్ కె అద్వాని జన సంఘంలో చేరడం జరిగింది. ఆ రోజు నుంచి ఈరోజు వరకు 400 సీట్లు పైచిలుకు వచ్చే విధంగా బిజెపిని పటిష్టంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ పాల్గొన్నారు. డి నారాయణ మాట్లాడుతూ ఎల్ కె అద్వాని పాకిస్తాన్ లో పుట్టిన ఎల్ కె అద్వాని భారతదేశం లోకి వచ్చి నప్పుడు జన సన్ పుట్టింది ఎల్ కె అద్వానీ వారు జన సంఘాల చేరడం ఆరోజు నుంచి కాంగ్రెస్ చేస్తున్న అఘాయిత్యాలను పాకిస్తాన్ దుర్మార్గాలను ఎదుర్కొంటూ. భారత దేశంలో రామున్ని అయోధ్యను మసీదుగా నిర్మించడం మనస్థాపానికి చెందిన ఎల్కేజీ 1984లో రథయాత్ర చేయడం జరిగింది. రథయాత్ర దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలు మధ్యలో అప్పుడు పార్లమెంటు సీట్లు రెండే ఉన్నాయి. కేవలం ప్రతి ఒక్క హిందువు రథయాత్రలో పాల్గొనేతట్లుగా రాముని అయోధ్యను నిర్మించాలని సంకల్పంతో దృఢనిశ్చయంతో మనకు జనవరి 22న నిర్మించడం జరిగింది. పాకిస్తాన్తో కొన్ని శక్తులు కలిసి ఎల్ కె అద్వాని వస్తే పాకిస్తాన్ ఉండదని భయభ్రాంతులకు గురై వాజ్పేయి కి ప్రధాని గా బిజెపి చేయడం జరిగింది. అప్పుడున్న ఓం మినిస్టర్ ఎల్ కె అద్వాని హోం మినిస్టర్ ఇవ్వడం జరిగింది. అప్పటినుండి ఈరోజు వరకు బిజెపికి వెన్న ముక్క అంటివైన ఎల్ కె అద్వాని కి భారతరత్న అవార్డు ఇవ్వడం భారతదేశ ప్రధానికి ఎంతో సంతోషకరమైన అని తెలిపినారు. నరేంద్ర మోడీ చేతిలో అయోధ్య రాముని ప్రతిష్టను జరగడం దేశ ప్రజలు సంతోషిస్తున్నారని. ఎల్ కె అద్వాని కొని ఆడినారు. స్థానిక రాజు చౌరస్తాలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొనడం. జిల్లా అధ్యక్షుడు నారాయణ, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ, పార్లమెంటు కో కన్వీనర్ ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి బాబురావు పెద్దిరాజు, సుగురు రాములు, సామెల్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పట్టణ కార్యదర్శి రాయన్న సాగర్ విక్రమ్ రాములు పాల్గొన్నారు...

# హమాలీ కార్మికులకు భద్రతా భరోసా కల్పించాలి

## -ప్రభుత్వ మేనిఫెస్టో లోని హమాలి సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

## -తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం



పెద్దపల్లి,ఫిబ్రవరి 04: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని వివిధ సంస్థలు స్థలాలు ప్రదేశాలలో బరువులు బస్తాలు మోస్తూ భద్రత, భరోసా లేని జీవితాలు గడుపుతున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వం భద్రత భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని రైల్వే హమాలీ గుడ్ షెడ్ కార్యాలయంలో ఆదివారం రైల్వే హమాలి కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ అధ్యక్షతన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూని యన్ జిల్లా సమావేశం నిర్వహిం చారు.

ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, రాష్ట్ర జనరల్ సెక్రటరీ అన్నిటి వెంకటరెడ్డి రైల్వే హమాలీ సీనియర్ నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది యూనియన్ లీగల్ అడ్వైజర్ ఉప్పు రాజు, మోహన్, రాజశేఖర్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకొన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా జంగ సంపత్, ప్రధాన కార్యదర్శిగా కామ భూమయ్య, కోశాధి కారిగా కొమ్ము మధు, ఉపాధ్యక్షులుగా చిలువేరు శంకర్, సదయ్య, బత్తుల శ్రీకాంత్, కార్యద ర్శులుగా పాలేటి వెంకటేష్, పిడుగు రవి, గట్టయ్య కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నా రు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గం హమాలీ కార్మికుల దగ్గర శ్రమదోపిడి చేస్తూ హమాలీలకు భద్రత భరోసా కల్పించకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ వలస కార్మికులచే హమాలీ పనులు చేయించుటకు ప్రయత్నం చేస్తున్నారని కార్మికులంతా ఐక్యంగా దీన్ని తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని హమాలి సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి అన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ హమాలీ యూనియన్ తరపున హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ చైతన్య పరిచేందుకు కృషి చేయగలమని హమాలీ పనుల విషయంలో కాంట్రాక్టర్లు మధ్య దళారుల వినియోగాన్ని రద్దు చేయడానికి హమాలీలందరికీ ఒకే రకమైన పనికి రాష్ట్రమంతటా ఒకే రేటు ఇప్పించడానికి ప్రభుత్వం ద్వారా కృషి చేయగలమని అన్నారు. జిల్లా అధ్యక్షులు జంగ సంపత్ మాట్లాడుతూ హమాలీలందరూ బాధ్యతాయుతంగా ఐకమత్యంతో పోరాడితే మన హక్కులనుసాధించుకో గలమని సమాన పనికి సమాన వేతనం అమాలి కార్మికులకు భద్రత భరోసా కల్పించేలా యూనియన్ పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిడబ్ల్యూసి, ఎస్డబ్ల్యూసి, కాట్నపల్లి, సుద్దాల 3, ఏఎంసి, బజార్, ఐకెపి, రైల్వే గూడ్ షెడ్లు తదితర సంస్థలు, స్థలాలు వివిధ ప్రదేశాలలో పనిచేసేహమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్న క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఆదివారం

# వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి ఆవిష్కరించారు



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్:

వీరశైవ జంగమ అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎమ్ వై ఎస్ బంకెట్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేకు బ్రాహ్మణులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణుల లోను నిరుపేదలుగా ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయడంతో పాటు వారికి ఇందిరమ్మ గృహాలను సైతం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరశైవ జంగమార్చక సంఘా భవన నిర్మాణానికి వనపర్తి పట్టణ శివారులో స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రత్యేక నిధిని కేటాయించిన మొట్టమొదటి ప్రభుత్వమని ఎన్నికల హామీలో సైతం అర్చన అర్చకులకు 12 వేల పారితోషికాన్ని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ నందు మఠం శశిభూషణ సిద్ధాంతి శివశ్రీ సురేష్ శాస్త్రి కోటీశ్వర శాస్త్రి నటరాజ్ శాస్త్రి ప్రకాష్ శాస్త్రీయతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన అర్చకులు ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని అర్చకులు పాల్గొన్నారు. వీరితోపాటు నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ చీర్ల సత్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, నాయకులు రాంచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, షఫీ, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మరక్షణ,మానసిక దృఢత్వానికీ అవసరం




వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్ :

చంద్రశేఖర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు మాస్టర్ విజయ్ ఆధ్వర్యములో అక్షర కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 400మంది ఈపోటిలలో పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.అర్. యస్ మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ మెడల్స్ బహూకరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చాలా ఏండ్లుగా కరాటే అభివృద్ధి కోసం విద్యార్థుల శిక్షణ కోసం విజయ్ కృషిచేస్తున్నారు అని అభినందించారు. చదువుతో పాటు విద్యార్థులు కరాటేలో శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మస్థయిర్యం పెరుగుతుందని మానసిక దృఢత్వంతోపాటు ఆత్మరక్షణ కూడా కరాటే ఉపయోగపడుతుందని అన్నా రు. ఇందులో పాల్గొన్న భావనసాయి బ్లాక్ బెల్ట్ స్పోరింగ్లో బంగారు పతకంతో పాటు గ్రాండ్ ఛాంపియన్ షిప్ పొందింది. బ్లాక్ బెల్ట్ కటాఫ్ నందు పరుశురాం ఛాంపియన్ షిప్ పొందాడు. ఈ కార్యక్రమంలో అనుజ్ఞా రెడ్డి, అక్షర స్కూల్ కరస్పాండెంట్ రాజ వర్ధన్ రెడ్డి, మాస్టర్స్ చెన్నయ్య, గోపాల్, పరమేష్, పెబ్బర్ అంజి, పి. ఈ.టి లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సి. విజయకుమార్ ని నందిమల్ల. అశోక్ సన్మానించారు...

# జంగాల కాలనీలా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## -ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్ :

వనపర్తి పట్టణంలోని 8వ వార్డు 9వ వార్డులో గల బుడగజంగాలు, బుడుబుక్కలు, మొండి వాళ్లు, నివసించే కాలనీల అభివృద్ధి కోసం తాను ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన వారి ఆవాస ప్రాంతంలో పర్యటించారు. అక్కడ కనీస మౌలిక వసతులు కూడా లేని వారి జీవన విధానాన్ని చూసిన ఎమ్మెల్యే చెల్లించి పోయారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఇంతటి దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న వీరి జీవన స్థితిగతులను పట్టించుకోకుండా గాలికి వదిలేయడం వారి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాలనీవాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు కాలనీలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, నాయకులు చీర్ల జనార్ధన్, శివకుమార్, రాములు, అంజి, సత్యం, వాల్యానాయక్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## కార్యక్రమంలోటీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.

వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్:

1987 –1989 SSC మరియు 1989–1990 ఇంటర్ బ్యాచ్ వాళ్ళ వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి .టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ. ఇలా కలుసుకోవడం శుభపరిణామం అని అన్నారు. జీవితంలో స్నేహం అనేది చాలా గొప్ప బంధం. ఆ స్నేహానికి విలువ ఇచ్చి విద్యార్థులు ఇక్కడ కలుసుకోవడం ఆనందం కలిగించిందని. జీవితంలో స్థిరపడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు అని తెలియజేశారు. పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డి ని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లాయర్ కిరణ్. సీనియర్ నాయకులు కమర్. జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు .రోహిత్. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా. నాగార్జున. సమ్మద్ .వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు..

# పుట్టు చీర కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి డా “జి చిన్నారెడ్డి.



వనపర్తి జిల్లా ప్రతినిధి/ కొత్తకోట/ ఫిబ్రవరి 4/ ప్రజా కలం న్యూస్ : కొత్తకోట కి చెందిన రాజేందర్‌రెడ్డి కూతుర్ల పుట్టుచీర ప్రోగ్రామ్ లో పాల్గొని ఆశీర్వదించిన మన మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి .ఇట్టి కార్యక్రమము లో వనపర్తి జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , గొల్ల బాబు , వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా , వనపర్తి జిల్లా NSUI , అధ్యక్షుడు రోహిత్ , వనపర్తి జిల్లా AIPC కో కార్డినేటర్ నాగార్జున , NSUI పెబ్బేర్ ఉపాధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పల్గొనడం జరిగింది.

# అడ్డు అదుపు లేకుండా పోయిన బెల్ట్ శాపు నిర్వాహకుల దందా

**-బాటిల్ పై స్టిక్కర్ అతికించి మరి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న దందా.**

**-చోద్యం చూస్తున్న అబ్కారీ ఆఫీస్ అధికారులు.**

(వరంగల్/వర్ధన్నపేట) ఫిబ్రవరి 4ప్రజాకలం ప్రతినిది:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం, రాయపర్తి కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది అని పలుమార్లు వివిధ పత్రికలలో ప్రచురితమైన విషయం అందరికి తెలిసిందే ఇప్పుడు కొత్తగా గవర్నమెంట్ లో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత ఆరోగ్యమే ధ్యేయంగా వారి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలోని బెల్ట్ షాపులకి చెక్ పెట్టాలని మీడియా ముఖంగా మాట్లాడిన విషయం తెలిసిందే, అయిన గ్రామాలలోని బెల్ట్ షాపు నిర్వాహకులు అధికారుల మాటలు పెడచెవిన పెడుతూ అధికారులకు సవాల్ విసురుతూ, షాపు నిర్వాహకులు సైతం అబ్కార్ అధికారుల మాటలు పట్టించుకోకుండా మద్యం బాటిల్ లకి స్టిక్కర్ లను అంటించి మరి విక్రయించడం పై సర్వత్రా ఉత్కన్ టత నెలకొన్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా వైన్ షాపుల నిర్వాహకులపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్య తీసుకుంటారని వేచి చూస్తున్న ప్రజలు.




# సి సి రోడ్డు శంకుస్థాపనలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన నాయిని రాజేందర్

**-ఆరు గ్యారెంటీలు అమలుపరచడంలో మాట తప్పని పార్టీ కాంగ్రెస్ మాత్రమే.**

**-పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.**



(వరంగల్/హన్మకొండ) ఫిబ్రవరి 4ప్రజాకలం ప్రతినిది:

ఆదివారం రోజున హన్మకొండ 57 డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణం మరియు డ్రైన్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గం లోని మొదటిసారిగా 57 వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, అలాగే డివిజన్లో అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యమని, డివిజన్ ని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 57 వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపా రాణి , మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బంక సతీశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా ప్రతినిధి /మద్రికుంట /ఫిబ్రవరి 4/ప్రజా కలం న్యూస్ :

గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన మద్రికుంటకు చెందిన



హరి ఆర్ ఎమ్ పి నీ ఆదివారం బాధితుడి నివాసంలో వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం నీమ్స్ ఆసుపత్రిలో చేరాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు తాను చూసుకుంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పీటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, నాయకులు చీర్ల జనార్ధన్, శివకుమార్, రాములు, అంజి, సత్యం, వాల్యానాయక్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి

**-మనోధైర్యం చెప్పి 50 కిలోల బియ్యం అందజేత.**

(వరంగల్/చెన్నారావు పేట) ఫిబ్రవరి 4 ప్రజాకలం ప్రతినిది:

వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం నెం 1 కాలనీ గ్రామానికి చెందిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాధు నరసింగరావు యొక్క సోదరుడు



సాధు చిరంజీవి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కంది కృష్ణ చైతన్య రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యంని ఇచ్చి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారేపాక నవీన్ ,జంగిలి పాణి, అనుముల మల్లయ్య , మందుల సాగర్, ఆకులపెల్లి సుదర్శన్ ,సింగిరెడ్డి అనిల్, అలవాల ప్రశాంత్ ,జంగిలి సతీష్ , జంగిలి పవన్ జంగిలి కేశవ్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరయాంజల్ లో సందడిగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శామీర్ పేట్: ఫిబ్రవరి 04 (ప్రజా కలం ప్రతినిధి) దేవరయాంజల్ పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సరదాగా సందడిగా జరుపుకున్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల వేడుకను జరుపుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులకు పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. వారిని శాలువాలు పుష్ప గుచ్చాలతో సన్మానించి, సత్కరించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

అధ్యాపకులతో కలిసి పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనం చేశారు. ఆటపాటలతో సందడి చేసి చిందులు వేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, అధ్యాపకులు బాపిరెడ్డి, మల్లారెడ్డి, హన్మంతరావు, శ్రీమతి ఉమాదేవి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది.




# క్రీడల్లో గెలుపోటములు సహజం బాచుపల్లి లో కబడ్డీ పోటీలకు క్రేజీ పెరిగింది:భూపతిరెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్


క్రీడల్లో గెలుపోటములు సహజమే, బాచుపల్లిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు మంచి క్రేజీ పెరిగిందని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం (Amateur Kabaddi Federation of India(AKFI) వారి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి లో నిర్వహిస్తున్న 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి ఆయన పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోనే కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.



క్రీడల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసేదని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడాకారులు విజయాలతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, కాసాని సుధాకర్, చంద్రగిరి సతీష్, సలీం తదితరులు పాల్గొన్నారు.


# సేవ చేయడంలో యువత ముందుండాలి.

మ్మం ఫిబ్రవరి 04 (ప్రజాకలం న్యూస్) పేద ప్రజలకు సేవ చేయడంలో విద్యార్థులు, యువకులు ముందుండాలనీ, అందుకు డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ కార్యకర్తలు ముందున్నారని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటి సభ్యులు చింతల రమేష్



పిలుపునిచ్చారు. చిమ్మపుడి గ్రామంలో వెంకన్నకు ఉచిత డ్రై సైకిల్స్ అందించారు. రమేష్ మాట్లాడుతు నిత్యం విద్యార్థుల, యువకుల, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతూనే, పేద ప్రజలకు సేవ చేయడంలో ముందుటు0న్నార న్నారు. భవిష్యత్ లో కుడా అనేక సేవ కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. అందులో భాగంగానే గ్రామంలో సైదులు, సతీశ్, వెంకన్న లకు ఉచితంగా ట్రై సైకిల్స్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు దొంతు.గణేష్,గుండ్ల.గోవర్ధన్,పెద్ది.నాగరాజు ,జోనేబోయిన.నవీన్,వెంకటేష్, పవన్,కుదురుపాక.సాయి, లోహిత్ రెడ్డి, కణతాల.సతీశ్ తదితరుల పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలి ఆస్తి కాజేయడానికి పథకం పన్నిన మేనల్లుడు





ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ కులానికి చెందిన పంబి బాబూలాల్ షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో ఉంటున్నారు. అతని భార్య ఎన్ పి స్వరూప మానసిక వికలాంగురాలు.

ఆమె తండ్రి లేట్ నేలకంఠి పురుషోత్తం తన కూతురైన స్వరూప పేరు మీద 250 గజాల స్థలము, 10 తులాల బంగారాన్ని ఇచ్చాడు. వాటికి సంబంధించిన పత్రాలను తన పెద్ద కొడుకు ఎన్ పి దయానంద్ దగ్గర పెట్టాడు. ఈక్రమంలో స్వరూప పేరు మీద ఉన్న ఆస్తి డాక్యుమెంట్లను 30 సంవత్సరాల నుండి కాపాడుతున్న తన భర్త పంబీ బాబులాల్ కు ఇవ్వకుండా ఆస్తి కాజేయాలని పథకం పన్నిన ఎన్ పీ దయానంద్ తన కొడుకు డా. ప్రత్యూష్ ను ఎన్ పీ స్వరూప ఆస్తికి గార్డియన్ గా నియమించి అతనికి డాక్యుమెంట్లను అప్పగించాడు. ఇప్పుడు అతను స్వరూప ఆస్తిని అమ్మకుండా అడ్డువడుతున్నాడు. మానసిక వికలాంగురాలైన స్వరూప సరైన వైద్యం ,భోజన వసతి, నివసించుటకు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఇదిలా ఉండగా ప్రత్యూష్ మరో వ్యక్తితో కలిసి స్వరూప నివసిస్తున్న అద్దె ఇంటికి వెళ్లి ఆస్తి అడిగితే చంపుతానని బెదిరించాడు. స్థానికులు వచ్చి ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించడంతో ప్రత్యూష అక్కడ నుండి పారిపోయాడు. ఈమేరకు బాధితుడు పంబి బాబూలాల్ 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని తన భార్య స్వరూప పేరు మీద ఉన్న ఆస్తిని తమకు అప్పగించాలని తమకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా డా. ప్రత్యూష్ నుంచి తమకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించమని కోరారు. ప్రత్యూష్ పై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు.




# ఫుట్ పాతులే వ్యాపార కేంద్రాలు

**- ప్రగతినగర్ లో ట్రాఫిక్ జామ్-ఇబ్బందుల్లో వాహనదారులు**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ఫుట్ పాతులే వ్యాపార కేంద్రాలు మారాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ ప్రధాన రహదారిపై పూర్తిగా ట్రాఫిక్ స్తంభించింది. నిత్యం లక్షల వాహనాలు నడిచే రహదారిపై వ్యాపారాలతో ఆ ముందు వాహనాలు ఇతర వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రగతినగర్ లో ట్రాఫిక్ జామ్ అయింది. అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదాచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నారు.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఫుట్ పాతులను వేసినది ప్రజల సౌకర్యార్థం కోసమా దుకాణదారుల కోసమా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఐసిఐసి బ్యాంకు ఏటీఎం దగ్గర ఫుట్ పాత్ పై కొబ్బరిబొండాలు పెట్టడంతో అక్కడికి వచ్చిన బండి రోడ్డు మీద పెట్టడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ దీనిపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. స్థానికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. వెంటనే చర్యలు తీసుకొని ఫుట్ పాతులను ఖాళీ చేయించాలని స్థానికులు డిమాండ్ చేశారు. పై అధికారులు చొరవ తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు.




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా హర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

అడ్డగూడూర్ :ఫిబ్రవరి 04 (ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 01/ 11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయినవారు, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా మళ్లీ దరఖా స్తు చేసుకోవాల్సిందన్నారు , అడ్డగూడూరు తాహాశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి. 06. 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.



# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే నిదర్శనం:కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 22, 23 డివిజన్ వాసులు 100 మంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని



ఆ దిశగా పార్టీ ప్రయత్నిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, రమేష్, అరవింద్, వీరబాబు, టేకుల ప్రవీణ్ రెడ్డి, మహేష్, శ్రీశైలం యాదవ్, రఫాత్, అమృత రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు



తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులను సన్మానించారు. అనంతరం ఐదు సంవత్సరాలు చేసిన సేవలకు గాను గ్రామస్తులు అందరూ సర్పంచ్ను సన్మానించారు. కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్వహించినట్లు తెలిపారు గ్రామంలో తన సొంత నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మాతమ్మ గుడిని, మల్లికార్జున స్వామి మండపాన్ని నిర్మిస్తామని అన్నారు రాబోవు కాలంలో గ్రామానికి వివాహాది శుభకార్యాలకు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో తాను చేసిన అభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, ఉపసర్పంచ్ దేశపాండ్యలక్ష్మి, వార్డు సభ్యులు జాగిలాపురం రాధమ్మ, గుంటి ఐలయ్య, తుపాకీ బాలరాజ్, దాసరి సద్గురు, దండ బోయిన బాల మల్లయ్య, దాసరి అచ్చమ్మ, మాదాపురం కృష్ణ, కోఆప్షన్ సభ్యులు జాగిలాపురం ఎట్టయ్య, కుంభం రాజమణి ,దేశ పాండే భారతమ్మ ,గ్రామస్తులు సతీష్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, శ్రీనాథ్ ,గణేష్, బలరాం ,కిట్టయ్య, దేశ పాండే బాలయ్య, గురు మల్లేష్, శివ గురువు, గణేష్, రాజు, పోశయ్య ,సత్యనారాయణ, బర్మ పెంటయ్య, పత్తేపురం భాస్కర్, జూపల్లి బాల నర్సయ్య సుధాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### మాల మహానాడు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా

# ఎలిజాల ప్రవీణ్ జయప్రకాష్



అడ్డగూడూర్ :ఫిబ్రవరి 04 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా అడ్డ గూడూరు గ్రామానికి చెందిన మాల మహానాడు సీనియర్ నాయకులు వెలిజాల ప్రవీణ్ జయప్రకాశను ను సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు ఆదివారం నాడు హైదరాబాదులో మాల మహానాడు కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎలిజాల ప్రవీణ్ కు నియమాకపు ఉత్తర్వులను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు మాట్లాడుతూ ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, నియామకం రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు,మాల జాతి ఆత్మ గౌరవాన్ని, సామజికన్యాయం, రక్షణ, రాజ్యాంగ హక్కుల సాధనకోసం మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్న దళిత విచ్చిన్న వివాదమైన SC వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటం నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు,, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన ఎలిజాల ప్రవీణ్ తెలియజేస్తూ ఈ పదవిలో నన్ను నియమించిన మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ వి ఎల్ రాజు గార్కి కృతజ్ఞతలు తెలియజేస్తు, మాల జాతి హక్కుల కోసం వారి భవిష్యత్తు కోసం రాజీలేని పోరాటం చేస్తానని, సామజిక ఆర్థిక రాజకీయ జీవన సమానత్వం కోసం కృషిచేస్తానని ఎలిజాల ప్రవీణ్ తెలియజేశారు, ఈ నెల మూడోవ వారంలో మాలల సమరభేరి సభను జిల్లాలో నిర్వహిస్తామని ఈ సందర్బంగా ప్రకటించారు, మాల మహానాడు సభ్యత్వాలాను సంస్థ నిర్మాణాలను బలోపేతం చేస్తామన్నారు, గత కెసిఆర్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన SC వర్గీకరణను అనుకూలంగా అసెంబ్లీ లో చేసిన తీర్మానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ ఎలిజాల ప్రవీణ్ డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క దేవేందర్ రావు దళిత బహుజన పార్టీ సీనియర్ నాయకులు సి వై గిరి సెంట్రల్ ఆఫీస్ ఇంచార్జి పెండియాల సుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డి



ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 04, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డిని రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ జి చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే 2 సార్లు నోటీసులు జారీ చేసీన సరి అయినా సమాధానం లేకపోవడంతో సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకున్న పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్పడుతూ, సొంత పార్టీ, మున్సిపల్ చైర్ పర్సన్ పైన,బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ కౌన్సిలర్ తో, క్యాంప్ రాజకీయాలు చేస్తున్నారని ఇబ్రహీంపట్నం కాంగ్రేస్ నేతల పిర్యాదు మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేసిన చిన్నారెడ్డి క్యాంపులో ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్ కూడా, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా, త్వరలోనే షోకాస్ నోటీసులు జారీ చేయనున్న డిసిసి, డి సి ఏ

## బిజెపి ఆధ్వర్యంలో నేటి నుండి గావ్ ఛలో అభియాన్.

### -బిజెపి జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేటి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుండి 8 వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షుడు నుండి పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో, బస్తీల్లో 24 గంటల పాటు ఉంటారని, ఆ గ్రామంలో ఉన్న ప్రజా




సమస్యలను గుర్తించడం, స్వాతంత్ర సమరయోధులను కలుసుకోవడం, సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం, భవ్య రామ్ మందిర నిర్మాణం చేపట్టడం, ఆర్టికల్ 370 వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు , అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ఆశీర్వదించాలని ప్రజల్ని కొరడం జపుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్ లో 51 శాతం ఓట్లను సాధించే విధంగా ప్రతి పోలింగ్ బూత్ ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కోర్డినేటర్ చిలుకురి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్,యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్, సుజాత నగత్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, అలువాల సందీప్, బొమ్మినేని క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే నా ధ్యేయం బ్రదర్ కానిస్టేన్...




హనుమకొండ ఫిబ్రవరి 4 ప్రజా కలం ప్రతినిధి : పేదల కడుపు నింపాలని



రోజుకు ఐదు నుండి పదిమంది పేదలకు భోజనాన్ని పంపిణి చేస్తున్న స్కైజైన్, ఎర్త్ ఫౌండర్ అధినేత బ్రదర్ కానిస్టేన్ .. 1978 సంవత్సరంలో బ్రదర్ కానిస్టేన్ వరంగల్ మహా నగరంలో చాలా పేదరికంలో అడుగు పెట్టానని అన్నారు. అప్పటినుండి గుమస్తా పని చేసుకుంటూ ఒక కంపెనీ స్థాపించి ఇప్పుడు పేదరికంలో ఉన్నవారికి నెలవారి పేరు మీదుగా 25 మంది వృద్ధులు మరియు వితంతువులకు 300 రూపాయల చొప్పున అందిస్తున్నానని తెలిపారు. వెల్ మార్క్ కంపెనీ పేరు మీద వందమందికి జీవనోపాధిని కల్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జీడిఎన్ జాన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 04

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల కలయిక జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు.ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.






## బండ రవీందర్ రెడ్డికి జాతీయ నంది పురస్కారం

### - గ్రామాభివృద్ధి చేసినందుకు ఆయనను వరించిన పురస్కారం



పెద్దపల్లి,ఫిబ్రవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)శ్రీశాంతి కృష్ణ సేవా సమితి,విశ్వకర్మ సేవ ఫౌండేషన్,తెలుగు వెలుగు సాహితీ వేదిక,విశ్వకర్మ గాయత్రి సాహితీ నాట్య కళావేదిక,సారధ్యంలో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూరం గ్రామ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి జాతీయ నంది పురస్కారం అందుకున్నారు.ఆదివారం హనుమకొండలోని టీఎన్జీఓ భవన్ లో ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరిగింది.స్వామి వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలను అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూరం గ్రామపంచాయతీని రవీందర్ రెడ్డి పరిశుభ్రత,పచ్చదనంతో అందంగా,ఆకర్షణయంగా తయారు చేశారు.గ్రామ ప్రజలకు భౌతిక,మౌలిక వసతులు కల్పించారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తయారు చేశారు.ప్రజల కనీస అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.లక్ష్మీపూర్ గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 'గ్రామాభివృద్ధి – సేవారంగం' అనే అంశంలో నిర్వాహకులు బండ రవీందర్ రెడ్డికి జాతీయ నంది పురస్కారం అందజేసి,ఆయనను శాలువా,మెమొంటో,ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.గతంలో బండ రవీందర్ రెడ్డి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించినందుకు గాను ప్రభుత్వం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీకి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందజేసి,ఆయనను సత్కరించిన విషయం విధితమే.లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డికి జాతీయ నంది పురస్కరం రావడం పట్ల గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, అధికారులు,మిత్రులు,శ్రేయోభిలాషులు, బంధువులు,ఆయనను అభినందించారు.రవీందర్ రెడ్డి మునుముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరిన్ని అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## గ్రామ ప్రజల సహకారంతోనే సర్పంచిగా కొనసాగించాను: మాజీ సర్పంచ్ జాం రవి

### వీడ్కోలు సభలో ఘనంగా సత్కరించిన గ్రామస్తులు




శామీర్ పేట: ఫిబ్రవరి 04 (ప్రజా కలం ప్రతినిధి): మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువాలతో సత్కరించి వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జాం రవి మాట్లాడుతూ...ఐదు సంవత్సరాల వ్యవధిలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచామని, దత్తత గ్రామంగా మూడు చింతలపల్లి గ్రామానికి అభివృద్ధిలో ఎన్నో అవార్డులు వచ్చాయని తెలిపారు. అవకాశం అందరికి వస్తుంది దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, అభివృద్ధి కార్యక్రమంలో అందరు బాగస్వాములేనని అన్నారు. పదవులు శాశ్వతం కాదు అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యమత్యంగా ఉంటే, గ్రామంలోని సమస్యలు పరిష్కరించుకోవచ్చని వారు తెలియజేశారు.

అలాగే పారిశుద్ధ కార్మికుల సేవలు ఎనలేనివని వారి సేవలు గ్రామానికి ఎంతో తోడ్పాటుగా నిలిచాయని కొనియాడారు. గ్రామ ప్రజల ఆదరణతోనే ఇంత అభివృద్ధి జరిగిందని గ్రామానికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, నాయకులు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిను రాష్ట్ర రజక సంగం నాయకులు.



కీసర: ఫిబ్రవరి 04 (ప్రజా కలం ప్రతినిధి) ఫస్ట్ అడిషనల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సేషన్స్ జడ్జ్, కం, ఎం ఎస్ జె, కోర్ట్ లో ఇంచార్జి అడిషనల్ పిపి గా శ్యాగా రాజమల్లు నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రజక నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బర్లపాటి జయరాం, తెలంగాణ రజక సంఘాల రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనర్ కోట్ల శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా రజక సంఘాల నాయకులు పోతరాజు రాములు, జర్నలిస్ట్ చిన్నా, జిల్లా హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్లపాటి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిర్వీర్యమైన విద్యారంగం

## - ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
## - బోధనేతర పనులకు టీచర్లను వాడొద్దు
## - టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్




మెదక్ ఫిబ్రవరి 04(ప్రజాకలం ప్రతినిధి)కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం మొత్తం నిర్వీర్యం అయిందని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ విమర్శించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని ద్వారక గార్డెన్స్ లో టిపిటిఎఫ్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యాసదస్సు జరిగింది. మీద సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భర్తీ చేసేంతవరకు విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు కనీసం స్కావెంజర్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నేరుగా ఫోన్లో మాట్లాడే పరిస్థితి లేకుండేదని.. వాట్సప్ కాల్ లోనే మాట్లాడేవాళ్లమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కొంచెం స్వేచ్ఛ వచ్చినట్లు అయిందన్నారు. మేధావులు మౌనంగా ఉండడం మంచిది కాదన్నారు. జిఓ 317, సిపిఎస్ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య కొందరికి అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాల ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో సౌకర్యాలు కల్పించకపోగా ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 12మంది మాత్రమే రెగ్యులర్ డిఈవోలు ఉన్నారని, విద్యావ్యవస్థ నడుస్తోందన్నారు. రెగ్యులర్ ఎంఈఓ లు హెచ్ఎంలు లేకపోవడంతో పర్యవేక్షణ కరువైందన్నారు. విద్యార్థుల సామాజిక స్థితిగతులు తెలుసుకోకుండా ఫలితాలు రావడం లేదని టీచర్లపై నెట్టేయడం తగదు అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 15 శాతం నిధులను కేటాయిస్తామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలన్నారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థ బాగుపడాలంటే కమిషన్ వేయాలన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా విద్యారంగం పై నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వరకు విద్య రంగంపై సమీక్ష చేయకపోవడం దారుణం అన్నారు. బోధ నేతల పనులకు టీచర్లను వాడొద్దన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్ అందించాలన్నారు. మార్చి 30 వరకు టీచర్ల పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 11 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే టిఫిటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే కేసీఆర్ నిరంకుశ పాలన సాగించారని గుర్తుచేశారు. సీఎం హోదా లో కేసీఆర్ వాడే భాష పరమ దరిద్రంగా ఉండేదని విమర్శించారు. కేజీ టూ పీజీ నా కల అన్న కెసిఆర్ అధికారంలోకి రాగానే మర్చిపోయిండని విమర్శించారు. దళితుణ్ణి సీఎం చేస్తానని లేకపోతే రాళ్లతో కొట్టుమన్నా దళితులు కనీసం మాట్లాడకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా భూమి లేని దళితులుంటే ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని 3 వేల మందికి ఇచ్చారన్నారు. అక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ చెబుతామని చెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం ఇంగ్లీష్ టీచర్ ను నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ల్లో 60 శాతం పోస్టులు ఖాళీలు అయ్యాయని వెంటనే భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. కెసిఆర్ కాళేశ్వరం తో కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని కోటి సార్లు చెప్పారని,కాళేశ్వరం పూర్తికాకముందే, పగుళ్ళు పడి రూ 1.20 లక్షల కోట్ల బుడిదల పోశారని విమర్శించారు. కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతికి కేసీఆర్ ను జైల్లో పెట్టాలని పదే పదే చెప్పిన రేవంత్, బండి సంజయ్ లు మర్చిపోయారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్లు ప్రజా ధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్,హరిశ్, కవిత లు లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని తీసుకెళ్లేవాడని,దేశంలో హిందువుల రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. మోడీ అన్ని వర్గాలను బురిడీ కొట్టిస్తారన్నారు.

బీజేపీ కార్పొరేట్ శక్తులతో మిలాఖత్ అయి పేదలను, కార్మికులను, ఉద్యోగులను విస్మరించిందన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు .అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ని ఓడించకుండా కార్పొరేట్ వ్యవస్థను అరికట్టలేమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం మీద యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని మారిస్తే విధానాలు మారవన్నారు. టిప్పు సుల్తాన్ పాఠ్యాంశాన్ని తీసేశారన్నారు. భారత రాజ్యాంగం రాసిన అంబేద్కర్ పాఠ్యంశాలను కూడా తీసేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ మళ్ళీ గెలిస్తే జై శ్రీరామ్ అనాలని ఆంక్షలు పెడతారని, అనని వారి వీపులు పచ్చడి అవుతాయన్నారు. ఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, అదరం ప్రధాన కార్యదర్శి రవీందర్, మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకటరామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా నోడల్ అధికారి సుదర్శన్ మూర్తి ఎంఈఓ నీలకంఠం,ఆడిట్ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని శశిధర్, ముత్యాలు, రామచంద్రం, జిల్లా నాయకులు యాదగిరి, హిరాలాల్, సురేందర్, గోపాల్ నాయక్, నజీరుద్దీన్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## టీజేఎస్ పార్టీలో భారీ చేరికలు

గజ్వేల్:04 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ జన సమితిలో సిద్దిపేట జిల్లా నుండి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో పార్టీ కార్యాలయం లో పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలో వివిధ పార్టీ నాయకులు చేరడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఈక ముందు కూడా చేరికలు జరుగుతాయి మరియు పార్టీని బలోపేతం చేయాలని టీజేఎస్



జిల్లా అధ్యక్షులు నీరుడి స్వామి అన్నారు. యువజన విభాగ అధ్యక్షులు కీసర స్వామి మాట్లాడుతూ పార్టీలో చేరినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఇకముందు కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని వివిధ మండలాలన్నీ తిరిగి కమిటీలను వేసి జిల్లా వ్యాప్తంగా తిరిగి పార్టీని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఇకముందు కూడా ప్రజలతోని అందరికీ అందుబాటులో ఉంటూ టీజేఏసీ పార్టీ నాయకులు ముందు వరుసలో ఉంటారు అనీ చెప్పారు ఎక్కడ ఏది జరిగిన ప్రశ్నించే తత్వం ఉంటుంది ప్రభుత్వం నుంచి వచ్చే స్కీములని ప్రజల యొక్క ఇబ్బందులను ప్రభుత్వా0 దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు శ్రీనివాస్. యాదగిరి. శ్రీనివాస్. పప్పీ. స్వామి. ఆమోద్. తదితరులు పాల్గొన్నారు

## ప్రభువు సేవలో డా.. తాటిపూడి
## కాలినడకన వెళ్లే ప్రభువు భక్తులకు బిస్కెట్లు పంపిణీ

విశాఖ పెందుర్తి, ఫిబ్రవరి 04, ( ప్రజా కలం).... హ్యాపీ ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలను అందుకుంటున్న సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ తాటిపూడి వి వి సత్యనారాయణ, కొత్తవలస కొండదాబాలు మేరీ మాత పండగ పురస్కరించుకుని జ్ఞానాపురం నుండి వేలాది మంది క్రైస్తవులు కాలి నడకన చేరుకుంటారు. వీరికి ప్రతి సంవత్సరం హ్యాపీ ఇండియా సొసైటీ అధ్వర్యంలో సేవలు అందిస్తూ ఉంటుంది. దీనిలో భాగంగా ఆదివారం సుమారు 1500 మంది క్రిస్టియన్ భక్తులకు బిస్కెట్ ప్యాకెట్లు ను డాక్టర్ తాటిపూడి సత్యనారాయణ, లక్ష్మీ దంపతులు పంపిణీ చేసారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు తమ సంస్థ నుంచి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. సమాజ సేవలు చేయడం ద్వారానే జన్మకు సార్థకత ఏర్పడుతుందని సత్యనారాయణ తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




గజ్వేల్:04 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ శాంతినికేతన్ పాఠశాల 2000 - 2001 బ్యాచ్ 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వర్గల్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ముందుగా అధ్యాపకులను సన్మానించారు అనంతరం ఆట పాటలతో సందడి చేసి చిన్న నాటి తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు

ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నేత ఉపాధ్యాయుడు మల్లికార్జున్ మాట్లాడుతూ స్నేహానికన్న మిన్న లోకాన ఏదీ లేదని గజ్వేల్ శాంతి నికేతన్ పాఠశాలలో విద్య బుద్ధులు నేర్చుకుని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బోధనలతో మేమందరం జీవితంలో స్థిరపడడం జరిగిందని వివిధ హోదాల్లో మంచి ఉన్నత స్థాయిలో ఉన్నామని మా పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో మనం ఫౌండేషన్ అని ఒక సంస్థను స్థాపించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో మా వంతు పాత్ర నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని చిన్ననాటి మిత్రులతో ఒకరోజు గడపడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు,

ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నవాజ్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన నాయకుడు ఉత్తునూరి సంపత్, లక్ష్మణ్, రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి సెల్ఫోన్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు




ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం పిబ్రవరి 04: సిపిఎం పార్టీ ఆఫీస్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో భద్రాద్రి సెల్ఫోన్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త ప్యానల్ సభ్యులను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా యర్రంశెట్టి పరుశురామ్ నాయుడు, సెక్రటరీగా తుపాకుల మహేష్ ,ట్రెజరర్ గా బీరక గణేష్ ,గౌరవ అధ్యక్షులుగా రమేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా పెనుబల్లి రాజు, లీగల్ అడ్వైజర్ గా అంబికా సురేష్ ని ఎన్నుకోవడం జరిగింది. సెల్ఫోన్ రిపేరింగ్ మీద ఆధారపడి జీవిస్తున్న మనమందరం ఒక నిర్ణయం తో ఒక మాట మీద ఉండాలని మన సమస్యలన్నీ పరిష్కరించే దిశగా మేము ఈ అసోసియేషన్ ని నడిపిస్తామని అధ్యక్షుడు పరశురామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్, దుర్గాప్రసాద్, హర్షా రెడ్డి, సాయి, లక్ష్మణ్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అఫ్ బరోడా మంచి మనసు





విశాఖ గోపాలపట్నం, ఫిబ్రవరి 04, (ప్రజా కలం).. 93వ వార్డు ప్రహ్లాదపురం గొల్ల నారాయణ పురంలో మనసు చిన్నపిల్లల ఆశ్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ యాజమాన్యం ఆర్థిక సహాయం అందించింది. నెల రోజులకు సరిపడా రేషన్ సరుకులు మరియు వాటర్ ఫిల్టర్ ను జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు చేతుల మీదుగా ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా మంచి మనసుతో ఆశ్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ మేనేజర్ ఎమ్.వి. సత్యనారాయణ మూర్తిని మరియు యాజమాన్యాన్ని బెహరా భాస్కరరావు అభినందించారు.

కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ మేనేజర్ ఎం.వి. సత్యనారాయణ మూర్తి, ది అడవివరం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ గేదెల మురళీకృష్ణ మనసు ఆశ్రమం పిల్లలు పాల్గొన్నారు.

## నరసన్నపేట గ్రామ పంచాయితీ పాలక వర్గానికి ఘన సన్మానం

గజ్వేల్ నియోజకవర్గం :04 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ niyమర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో ఆదివారం జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గానికి



ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాట్లాడుతూ నరసన్నపేట సర్పంచిగా మాధవి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని యువతకు ఆదర్శం మాధవి రాజిరెడ్డి అని గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన వారి సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద బాల రెడ్డి, స్థానిక ఎంపీటీసీ నరేందర్ స్పెషల్ ఆఫీసర్ నాగేందర్, గ్రామ సెక్రెటరీ, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు, గ్రామ పెద్దలు యాదవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దేశాయ్ రెడ్డి, యూత్ సభ్యులు హరి, నరేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే మెదక్ ఎంపీ సీటు వస్తదని కలలుకుంటున్నాడు

### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్

గజ్వేల్ : 04 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

కేవలం తెలంగాణలో రెండు నెలల కాల పరిమితిలోపే ప్రజా పాలన అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ ప్రభుత్వం పైన చౌకబారు విమర్శలు చేస్తే యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కేవలం తమ పార్టీ అధిష్టానాన్ని మెపిచటానికి ఎంపీ సీటు గురించి మాత్రమే ఈరోజు ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఎంపీ సీటు వస్తుందని భ్రమ పడుతున్నాడు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గానీ ప్రతిపక్షంలో ఉన్న నేడుగాని మహిళలకు గౌరవించలేదు మొదటి ఐదు సంవత్సరాలు మహిళా మంత్రులు లేకుండా పాలించిన బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారిక సాధించటానికి వారిని గౌరవించటానికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే దానిని ఓర్వలేక ఆటో డ్రైవర్ సోదరులను రెచ్చగొడుతున్నా విధానాన్ని యావత్తు మహిళ లోకం గమనిస్తుంది. మీరు ఆటో డ్రైవర్లు రెచ్చగొట్టి మీరు ముట్టడిస్తే మిమ్మల్ని గ్రామాలలో తెలుగనీయకుండా మహిళా మణులు మిమ్మల్ని ముట్టడిస్తారని హెచ్చరిస్తున్నాం మీ స్వార్థ ప్రయోజనాలకు రాజకీయ కుట్రలు చేయకండి అలా చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన శాస్తి చెప్తారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బాలు, అందిపూర్ బాలా గౌడ్, డబ్బు గణేష్, సమీర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

